

3




# ప్రజాజ్యోతి
ఖమ్మం

సోమవారం 26-2-2024 పేజీలు : 6


## చిరునోముల గ్రామంలో రెచ్చిపోయిన ఆగంతకులు

కిరాణా షాప్ గడ్డివాము బైక్ ను తగలబెట్టిన గుర్తు తెలియని వ్యక్తులు

## అంకిత భావానికి దక్కిన గౌరవం

- ఐజేయు నేత రాంనారాయణ
- మీడియా అకాడమీ ఏర్పాటుపై ప్రెస్ క్లబ్లో అభినందన కార్యక్రమం



**ఖమ్మం, ఫిబ్రవరి 25, ప్రజాజ్యోతి :** మీడియా అకాడమీ చైర్మన్ పదవి కె.శ్రీనివాసరెడ్డి కి ఇవ్వడం ఐదు దశాబ్దాలుగా జర్నలిస్టుల సంక్షేమం, అభివృద్ధి, వృత్తి నైపుణ్యానికి కృషి చేస్తున్న ఆయన అంకిత భావానికి దక్కిన గౌరవమని టియుడబ్ల్యూజె (ఐజెయు) రాష్ట్ర ఉపాధ్యక్షులు కె. రాంనారాయణ తెలిపారు. మీడియా అకాడమీ పూర్వపు ఆంధ్రప్రదేశ్ తొలి అధ్యక్షునిగా శ్రీనివాసరెడ్డి పని చేశారని మరోసారి ఆయనకు గౌరవం దక్కడం పట్ల యావత్ జర్నలిస్టు సమాజం హర్షం వెలిబుచ్చుతుందని ఆయన అన్నారు.

మిగతా 2లో...

## కేసీఆర్ పాలనలో సింగరేణి సంక్షోభంలో

# కూరుకుపోయింది

### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**గత కేసీఆర్ పాలనలో సింగరేణి సంక్షోభంలో కూరుకుపోయిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. కోల్ బ్లాక్ ఆక్షన్‌లో పాల్గొనకుండా గత బీఆర్ఎస్ ప్రభుత్వం సింగరేణికి నష్టం చేసిందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం కోల్ బ్లాక్ ఆక్షన్‌లో తప్పకుండా పాల్గొంటుందని తెలిపారు.**



భద్రాద్రి కొత్తగూడెం: గత కేసీఆర్ పాలనలో సింగరేణి సంక్షోభంలో కూరుకుపోయిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. కోల్ బ్లాక్ ఆక్షన్‌లో పాల్గొనకుండా గత బీఆర్ఎస్ ప్రభుత్వం సింగరేణికి నష్టం చేసిందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం కోల్ బ్లాక్ ఆక్షన్‌లో తప్పకుండా పాల్గొంటుందని తెలిపారు. కొత్తగూడెంలో సింగరేణి ఆధ్వర్యంలో కొత్తగూడెం ఏరియాలో 45 ఎకరాల విస్తీర్ణంలో రూ. 56.76 కోట్ల వ్యయంతో నిర్మించిన 10.5మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్‌ను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదివారం నాడు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సింగరేణి సీఎండీ ఎన్. బలరాం, ఎమ్మెల్యేలు, మాళోత్ రాందాస్ నాయక్, పాయం వెంకటేశ్వర్లు, కోరం కనకయ్య, మట్టా రాగమయి, జడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడుతూ... కరెంట్ కావాలా.. కాంగ్రెస్ కావాలా అన్న కేసీఆర్ సవాల్‌కు కాంగ్రెస్, కరెంట్ రెండూ కావాలని ప్రజలు తీర్పు ఇచ్చారని చెప్పారు. సింగరేణి ఉద్యోగాల్లో స్థానికులకు ప్రాధాన్యం కల్పిస్తామని చెప్పారు. ఈ నెల 27వ తేదీన గృహజ్యోతి, రూ. 500కే గ్యాస్ సిలిండర్ పథకాలను ప్రారంభిస్తామని చెప్పారు. తెలంగాణలో కరెంట్ వెలుగులు కాంగ్రెస్ పాలనలో స్థాపించిన విద్యుత్ ప్రాజెక్ట్‌ల వల్లే వచ్చాయని చెప్పారు. సింగరేణి తెలంగాణ ప్రగతిలో కీలకంగా ఉందన్నారు. సింగరేణి ఉద్యోగులకు కోటి రూపాయల ఇన్సూరెన్స్ పథకం రేపటి నుంచి ప్రారంభం అవుతుందని చెప్పారు. సింగరేణి అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.

**సింగరేణి సంస్థ తెలంగాణకే కల్ప తరువు: మంత్రి తుమ్మల**

భవిష్యత్ కరెంట్ అవసరాలకు సోలార్ పవర్ ఎంతో అవసరమని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. సింగరేణి సోలార్ పవర్ ప్లాంట్ విస్తరణలో ఫ్లోటింగ్ సోలార్ పవర్ ప్లాంట్స్ ఏర్పాటు చేయాలని కోరారు. సింగరేణి డీ.ఎం.ఎఫ్.టీ నిధులు మైన్ ప్రభావిత ప్రాంతాల్లో మంజూరు చేయాలని సూచించారు. కరెంట్ వినియోగం పెరిగినందున సోలార్ రూఫ్ టాప్ పథకం అమలుపై ప్రభుత్వం కసరత్తు చేస్తోందని చెప్పారు. సింగరేణి సంస్థ తెలంగాణకే కల్ప తరువుగా నిలిచిందని తెలిపారు.

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో

# మావోయిస్టుల అరెస్ట్

భద్రాద్రి కొత్తగూడెం: జిల్లాలోని జూలూరుపాడు మండలంలో నలుగురు మావోయిస్టు దళ సభ్యులను ఆదివారం నాడు చత్తీస్‌ఘడ్ పోలీసులు అరెస్ట్ చేశారు. జూలూరుపాడు మండల పరిధిలోని అనంతారం గ్రామంలో మిర్చి కోతకు వచ్చిన చత్తీస్‌ఘడ్ రాష్ట్రానికి చెందిన వలస కూలీలలో దళ సభ్యులు ఉన్నట్లుగా సాంకేతిక పరిజ్ఞానంతో పోలీసులు గుర్తించారు. సివిల్ డ్రెస్సుల్లో నిఘా ఏర్పాటు చేసి దళ సభ్యులను పోలీసులు అదుపులోనికి తీసుకున్నారు. వారి వద్ద నుంచి ఆయుధాలు స్వాధీనం చేసుకొని వాహనంలో దళ సభ్యులను తరలించినట్లు సమాచారం. దీంతో అప్రమత్తమైన జూలూరుపాడు పోలీసులు వలస కూలీల పలు స్థావరాలకు వెళ్లి విస్తృతంగా సోదాలు చేపట్టారు.



# అంకిత భావానికి దక్కిన గౌరవం

**- ఐజేయు నేత రాంనారాయణ - మీడియా అకాడమీ ఏర్పాటుపై ప్రెస్ క్లబ్లో అభినందన కార్యక్రమం**



**ఖమ్మం, ఫిబ్రవరి 25, ప్రజాజ్యోతి :** మీడియా అకాడమీ ఛైర్మన్ పదవి కె.శ్రీనివాసరెడ్డి కి  ఇవ్వడం ఐదు దశాబ్దాలుగా జర్నలిస్టుల సంక్షేమం, అభివృద్ధి, వృత్తి నైపుణ్యానికి కృషి చేస్తున్న ఆయన అంకిత భావానికి దక్కిన గౌరవమని టియుడబ్ల్యూజె (ఐజెయు) రాష్ట్ర ఉపాధ్యక్షులు కె. రాంనారాయణ తెలిపారు. మీడియా అకాడమీ పూర్వపు ఆంధ్రప్రదేశ్ తొలి అధ్యక్షునిగా శ్రీనివాసరెడ్డి పని చేశారని మరోసారి ఆయనకు గౌరవం దక్కడం పట్ల యావత్ జర్నలిస్టు సమాజం హర్షం వెలిబుచ్చుతుందని ఆయన అన్నారు. ఐజేయు జాతీయ అధ్యక్షులు, ప్రజాపక్షం సంపాదకులు కలివికోలను శ్రీనివాసరెడ్డిని మీడియా అకాడమీ చైర్మన్ గా రాష్ట్ర ప్రభుత్వం నియమించడం పట్ల ఆదివారం స్థానిక ప్రెస్ క్లబ్ లో టియుడబ్ల్యూజె (ఐజయు) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. టి యు డబ్ల్యూ జె ఐజేయు జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు అధ్యక్షత న జరిగిన సభ లో రాంనారాయణ మాట్లాడుతూ సుదీర్ఘకాలం ఉద్యమంలో పనిచేసిన శ్రీనివాసరెడ్డికి జర్నలిస్టుల సమస్యలపై ప్రత్యేకమైన అవగాహన ఉన్నదని ప్రభుత్వానికి, జర్నలిస్టులకు మధ్య వారధిగా పనిచేస్తూ జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని ఆయన ఆకాంక్షించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్కకు, రాష్ట్ర సమాచార ప్రచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు రాంనారాయణ కృతజ్ఞతలు తెలిపారు. ఖమ్మంజిల్లా జర్నలిస్టు సమాజం శ్రీనివాసరెడ్డికి ప్రతి సందర్భంలోను అండగా నిలిచిందని ఈ సందర్భంగా రాంనారాయణ గుర్తు చేశారు. హెల్త్ కార్డులు, ఇండ్ల స్థలాలు, నైపుణ్య శిక్షణ తదితర విషయాలలో ఈ ప్రభుత్వం మరింత చేరువ కావాలని అందుకు ప్రెస్ అకాడమీ దోహదపడాలని రాంనారాయణ ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజె (ఐజేయు) జిల్లా కార్యదర్శి ఎనుగు వెంకటేశ్వరరావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మాటేటి వేణుగోపాల్, ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర నాయకులు ఎన్. వెంకట్రావు. ఖదీర్, నలజాల వెంకట్రావు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆవుల శ్రీనివాస్, కనకం సైదులు, జిల్లా కోశాధికారి నాగండ్ల శివానంద, నగర కార్యదర్శి చెడుకుపల్లి శ్రీనివాస్, జిల్లా నాయకులు వై. మాధవరావు, మోహినుద్దీన్, నామ పురుషోత్తం, మేడి రమేష్, కళ్యాణ్, కె. వెంకటేశ్వర్లు, గణేష్, సుధాకర్, సత్యనారాయణ, మధులత, ఎపిఆర్వో వొల్లోజు శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

# వైన్స్ ముందు యువకులు హల్ చల్

**- సినిమా షూటింగ్ ను తలపించిన ఫైటింగ్ - కొందరు గాయాలు పాలైన పరిస్థితి**

**- పోలీసుల రంగ ప్రవేశంతో సద్దుమణిగిన వివాదం**







**చింతకాని. ఫిబ్రవరి 25 :** ఒక వర్గం పెళ్ళికి..... మరో వర్గం ఉప్పలమ్మ తల్లి  భోజనం శుభకార్యాలలో హాజరయ్యేందుకు నాగులువంచుకు వచ్చిన కొందరు యువకులు ఆ శుభకార్యాలకు వెళ్లే ముందు నాగులవంచ గ్రామ శివారులో ఉన్న సాయి కృష్ణ వైన్స్ దగ్గరకు వెళ్లి మద్యం సేవించి ఇరు వర్గాల సంబంధించిన యువకులు మద్యం కొట్టి ఒకరిపై ఒకరు రాళ్లు రువ్వుకొని కర్రలతో దాడి చేసుకున్న సంఘటన మండల పరిధిలోని నాగులవంచ గ్రామ వైన్స్ ముందు ఆదివారం చోటుచేసుకుంది స్థానికులు తెలిపిన వివరాల మేరకు బోనకల్లు మండలం చొప్పట్లపాలెం గ్రామానికి చెందిన కొందరు నాగులవంచలో శుభకార్యానికి హాజరవుతున్నటువంటి క్రమంలో అదే సమయంలో కొనిజర్ల గ్రామానికి బెస్త కులస్తులు కొందరు నాగలవంచలో ఉప్పులమ్మ తల్లి భోజనానికి హాజరయ్యేందుకు వచ్చారని దీంతో ఇరువు వర్గాలకు సంబంధించిన వారు గ్రామ శివారులో ఉన్నటువంటి సాయి కృష్ణ వైన్స్ దగ్గరకు మద్యం తాగటానికి వెళ్తారు ఈ వెళ్లినటువంటి క్రమంలో ఆ వర్గం వారికి ఈ వర్గం వారికి మాట మాటకు పెరిగి మద్యం  ఫుల్ తాగటంతో ఇరువర్గాలక ఘర్షణకు తావిచ్చిందని ఈ ఇచ్చినటువంటి ఘర్షణలో ఇరువర్గల వాళ్ళు రాళ్లు కర్రలతో కొట్టుకున్న పరిస్థితి దాపురించిందని వారు తెలిపారు.

సినిమా షూటింగ్ తలపించేలా ఈ కొట్లాట జరగటంతో కొందరు యువకులు గాయపడ్డారు ఇట్టి సమాచారం తెలుసుకున్న పోలీసులు రంగ ప్రవేశం చేయటంతో ఇరువర్గాల యువకులను చదరగొట్టి వివాదాన్ని సద్దు మనిగింది

## మౌంట్ కార్మెల్ చర్చ్ ఆధ్వర్యంలో భార్య భర్తల ధ్యాన వడకము



సత్తుపల్లి,ఫిబ్రవరి 26: ( ప్రజా జ్యోతి) సత్తుపల్లి మౌంట్ కార్మెల్ చర్చి ఆవరణలో రెవరెండ్" ఫాదర్ గద్ద విజయభాస్కర్ (విన్సెంట్) ఆధ్వర్యంలో కుటుంబాల క్షేమమును కాంక్షిస్తూ దేవాది దేవుడు ఏర్పాటుచేసిన భార్యాభర్తల సంబంధం ప్రేమ పూర్వకంగా ఉండాలని ఆదివారం ధ్యాన వడకం ఏర్పాటు చేశారు. ఈ వడకం లో విజయవాడ విచారణ గురువులు రెవరెండ్" ఫాదర్ శాంతి రాజు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సత్తుపల్లి చుట్టుపక్కల గ్రామాల దంపతులు పాల్గొని ప్రార్థనలు నిర్వహించారు. ప్రార్థన అనంతరం భక్తులకు ప్రేమ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ సుపీరియర్ రెవరెండ్ ఫాదర్ కృపా చారి, సహాయక గురువులు జానేస్, కన్యక స్త్రీలు (సిస్టర్స్) ఆర్కెస్ట్రా బృందం, అధిక సంఖ్యలో క్రైస్తవ భక్తులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగస్తుల వినతి



**సత్తుపల్లి, ఫిబ్రవరి 26: (ప్రజాజ్యోతి) :** సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ కు ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగస్తులు వినతి పత్రం అందజేశారు. ఈ వినతిలో వెయ్యి రూపాయల నుండి మూడు వేల రూపాయలు మాత్రమే పెన్షన్ గా  వస్తున్నాయని, మాలో కూడా ఆర్థికంగా వెనుకబడిన వారు ఉన్నారని మాకు ప్రభుత్వం ఇస్తున్న ఆరు గ్యారెంటీ పథకాలను వర్తింపజేసి తెల్ల రేషన్ కార్డుల మంజూరుకు కృషి చేయాలని ఎమ్మెల్యేని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్  వినతిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో  కార్య దర్శి ఆర్.వి కుమార్,అధ్యక్షులు ఎల్.ఎస్ రెడ్డి, దాస్, మరియు రాష్ట్ర కమిటీ గడ్డం శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ దశ దిన కార్యక్రమంలో పాల్గొన్న సండ్ర



**కల్లూరు ఫిబ్రవరి 25(ప్రజాజ్యోతి):** మండల పరిధిలోని లక్ష్మీపురం(రాళ్ల బంజర) మాజీ సర్పంచ్ ధనేకుల.జయమ్మ దశదిన కర్మ కార్యక్రమంలో సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య ఆదివారం పాల్గొని వారి చిత్రపటానికి పూలతో ఘన నివాళులర్పించారు, అనంతరం కర్మకాండలు జరుగుతున్న ప్రదేశానికి వెళ్లి  వారి కుమారులు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులైన  నాగేశ్వరరావు( నాగయ్య) సుబ్బారావు లను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వారి వెంట కల్లూరు మండల జడ్పిటిసి  కట్ట అజయ్ కుమార్, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాలెపు రామారావు,సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ బోబోలు లక్ష్మణరావు, పార్టీ మండల నాయకులు లక్కినేని రఘు,మేకల కృష్ణ, కాటమనేని వెంకటేశ్వరరావు, మహమ్మద్ ఇస్మాయిల్,షేక్ కమ్లి, టిఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కొరకొప్పు ప్రసాద్,యువజన శాఖ మండలం అధ్యక్షులు పెడకంటి రామకృష్ణ,శ్రీరంగం మందపాటి. మాధవ రెడ్డి,కళ్యాణపు  గోపాలరావు,బానోతు ప్రసాద్, భూక్య. రవీంద్ర, భూక్య శివ, సొసైటీ డైరెక్టర్  కోటిరెడ్డి, బానోతు కృష్ణ,సిహెచ్ కిరణ్ కుమార్,నాగిరెడ్డి,రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### భట్టి విక్రమార్కును కలిసిన

## సొసైటీ చైర్మన్ తుపాకుల



**ముదిగొండ ఫిబ్రవరి 25(ప్రజా జ్యోతి)**

ఉమ్మడి ఖమ్మం జిల్లా పర్యటనకు ఆదివారం హాజరైన రాష్ట్ర డిప్యూటీ సిఎం ఆర్థిక,విద్యుత్ శాఖ మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్కును ముదిగొండ సొసైటీ చైర్మన్ తుపాకుల యలగొండ స్వామి కొత్తగూడెంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.ఈసందర్భంగా ఆయన వనంవారికిష్టాపురం గ్రామ సమస్యలను భట్టి దృష్టికి తీసుకెళ్లారు.

## వల్లాపురంలో నేడు శివరాత్రి వేలంపాట

**ముదిగొండ ఫిబ్రవరి 25(ప్రజాజ్యోతి)**

మండలపరిధిలో వల్లాపురం మున్నేరు సమీపాన వెలిసిన మల్లిఖార్జునస్వామి దేవాలయం వద్ద మార్చి 6 నుండి 10 వరకు జరిగే మహాశివరాత్రి జాతర సందర్భంగా జాతరలో కొబ్బరికాయలు పూజ సామాగ్రి,లడ్డు,పులిహార విక్రయించు కొనుటకు, కొబ్బరి చిప్పలు పోగు చేసుకొనుటకు దేవాలయం వద్ద ఉదయం 11 గంటలకు సోమవారం వేలంపాట నిర్వహించినట్లు దేవదాయ శాఖ ఈవో పి నారాయణచార్యులు ఆదివారం ప్రకటనలో తెలిపారు.వేలంపాటలో పాల్గొని వ్యాపారస్తులు డిపాజిట్ చెల్లించి వేలంపాటలో పాల్గొవాలని ఆయన పేర్కొన్నారు.

## చిరునోముల గ్రామంలో రెచ్చిపోయిన ఆగంతకులు

**కిరాణా షాప్ గడ్డివాము బైక్ ను తగలబెట్టిన గుర్తు తెలియని వ్యక్తులు**





**బోనకల్, ఫిబ్రవరి 25, ప్రజాజ్యోతి:** మండల పరిధిలోని చిరునోముల గ్రామంలో ఆదివారం తెల్లవారుజామున సుమారు 3గంటల సమయంలో చేపలమడుగు తిరుపతిరావుకి చెందిన కిరాణా షాప్ తో పాటు ద్విచక్ర వాహనం,చేపలమడుగు రమేష్,చేపలమడుగు శ్రీను లకు చెందిన రెండు గడ్డివాములను గుర్తు తెలియని వ్యక్తులు పెట్రోల్ పోసి నిప్పు అంటించారని పోలీసులకు బాధితులు ఫిర్యాదు చేశారు.ఈ ఘటనకు పాల్పడిన త్వరలోనే పట్టుకుంటానని ఎస్ఐ మధుబాబు తెలిపారు.రెండు గడ్డి వాములు, కిరాణా షాపు ద్విచక్ర వాహనం తో కలిపి సుమారు రెండు లక్షల రూపాయలు ఆస్తి నష్టం జరిగినట్లు బాధితులు తెలియజేశారు.ప్రశాంతగా ఉంటున్న పల్లెల్లో ఈ విధమైన సంఘటనలు చోటు చేసుకోవడం పట్ల గ్రామ ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

# మల్లు వెంకటేశ్వర్లుకు ఘన నివాళి

**మల్లు వెంకటేశ్వర్లు ప్రకృతి తెలిసిన వైద్యులు బీపీ నాయక్**



బోనకల్, ఫిబ్రవరి 25, ప్రజా జ్యోతి: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మంత్రి మల్లు భట్టి విక్రమార్క సొదరుడు మల్లు వెంకటేశ్వర్లు మృతి చెందారు.ఈ సందర్భంగా వారి స్వగ్రామం వైరా మండలం స్నానాల లక్ష్మీపురంలో ఏర్పాటు చేసిన దశదిన కర్మ కార్యక్రమంలో కుటుంబ సమేతంగా ఉప ముఖ్యమంత్రి సీఎం భట్టి విక్రమార్క పాల్గొన్నారు.కాంగ్రెస్ యువనేత బీపీ నాయక్, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు రాయల నాగేశ్వరావులతో కలిసి మల్లు వెంకటేశ్వర్లు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రముఖ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పీఎస్ఆర్ క్రికెట్ టోర్నీ విజేతలకు బహుమతుల ప్రదానం

**క్రీడా పోటీలతో స్నేహభావం : తుంబూరు దయాకర్ రెడ్డి**

**ఖమ్మం కల్చరల్ ఫిబ్రవరి 25 ప్రజాజ్యోతి**

స్థానిక కరుణగిరి సమీపంలోని మైదానంలో రెండు వారాలుగా కొనసాగిన పాలేరు నియోజకవర్గ స్థాయి పీ ఎస్ ఆర్ క్రికెట్ పోటీలు ఆదివారం ముగియగా..విజేతలకు బహుమతులను రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం క్యాంప్ కార్యాలయం ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ప్రదానం చేశారు. హోరాహోరీ గా సాగిన ఫైనల్ మ్యాచ్ లో పెద్ద తండా జట్టు ఈ టోర్నీ విజేతగా నిలిచింది. ద్వితీయ బహుమతిని పీ ఎస్ ఆర్ కరుణగిరి జట్టు దక్కించుకుంది. ఇక మూడో స్థానంలో సాయి నగర్ వికలాంగుల కాలనీ నిలవగా..ఈ జట్ల క్రీడాకారులకు నగదు ప్రోత్సాహకాలతో పాటు ట్రోఫీ అందజేశారు. మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్, మ్యాన్ ఆఫ్ ద సిరీస్ సాధించిన వారికి కూడా శీల్డులు అందజేశారు. ఈ సందర్భంగా తుంబూరు దయాకర్ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి పోటీల ద్వారా మంచి స్నేహ భావం ఏర్పడుతుందని అన్నారు. నేటి పోటీ ప్రపంచంలో కాస్త సమయం క్రీడలకు వెచ్చిస్తే మానసిక ఉల్లాసం తో పాటు క్రీడా స్ఫూర్తి అలవడుతుందని అన్నారు. పీ ఎస్ ఆర్ క్రికెట్ టోర్నీకి మంచి స్పందన వచ్చిందని, ఎక్కువ సంఖ్యలో జట్లు తరలిరావడం హర్షణీయం అని అన్నారు.

**ఏనుగు మహేష్ కు అభినందన.**

ఎలాంటి లోటుపాట్లు లేకుండా నిర్వాహకులు ఏనుగు మహేష్ ఈ పోటీలను విజయవంతం చేశారని తుంబూరు దయాకర్ రెడ్డి అభినందించారు. మహేష్ ఆధ్వర్యంలో భవిష్యత్తులో ఇలాంటి మరిన్ని పోటీలు జరగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల అధికారి సునీల్ రెడ్డి, చావా శివరామకృష్ణ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మద్ది మల్లారెడ్డి, కాంగ్రెస్ నాయకులు భుజంగ రెడ్డి, బానోతు హరినాయక్, మద్ది వీరారెడ్డి, కొప్పుల చంద్ర శేఖర్, కొర్లకుంట శీనయ్య, మద్ది కిశోర్ రెడ్డి, తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, కొండం రామస్వామి తదితరులు పాల్గొన్నారు.



# గ్రామ పంచాయతీ కార్మికులు సంఘటితం కావాలి

**ఇఫ్టు జిల్లా అధ్యక్షులు అమర్లపుడి. అప్పారావు. చింతకాని**



**చింతకాని,ఫిబ్రవరి 25(ప్రజాజ్యోతి)**గ్రామ పంచాయతీ కార్మికులందరూ సంఘటితమై రాబోవు కాలంలో సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఇఫ్టూ జిల్లా అధ్యక్షులు అమర్లపూడి.అప్పారావు పేర్కొన్నారు...ఆదివారం నాడు గ్రామ పంచాయతీ కార్మికుల యూనియన్ 3వ మండల మహాసభ చింతకాని గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గత కమిటీ ఆధ్వర్యంలో వేతనాలు పెంచుకోవడం,మనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకోవడం జరిగిందని, అదే విధంగా ప్రస్తుతం ఎన్నికయ్యే నూతన కమిటీ రెట్టించిన వుత్సాహంతో పని చేయాలని, కార్మికుల సమస్యల పరిష్కారానికి సహకరించాలని పేర్కొన్నారు.... మండల కమిటీ అధ్యక్షులు దేశబోయిన.కొండలు మాట్లాడుతూ...గత కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాలను వివరించడం జరిగింది..ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది..

**గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ నూతన అధ్యక్ష,కార్యదర్శులుగా తాళ్లూరి.వెంకటేశ్వర్లు, నారపోగు.కమల**

చింతకాని మండల కేంద్రంలో ఆదివారం నాడు జరిగిన గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ 3వ మహా సభలో నూతన మండల కమిటీ ని ఎన్నుకోవడం జరిగింది...మండల అధ్యక్ష,కార్యదర్శులుగా తాళ్లూరి.వెంకటేశ్వర్లు,ప్రధాన కార్యదర్శిగా నారాపోగు.కమల లను ఎన్నుకొన్నారు.. ఉపాధ్యక్షులుగా మొచర్ల.సూర్య ప్రకాష్,సహాయ కార్యదర్శి గా గొట్టం.వీరభద్రమ్,ఆర్గనైజింగ్ సెక్రటరీ గా భహాటం.ఫణిరాజు, కమిటీ సభ్యులుగా పడిశాల.గోపి,%జాని%. బాషా సాహెబ్, చెరుకుపల్లి.కొండలరావు లను, సలహా కమిటీ సభ్యులుగా కొలికపోగు.సుధాకర్,గుజ్జర్లపూడి.శంకర్, రేళ్ళ.గోపి లను ఎన్నుకోవడం జరిగింది...ఈ సందర్భంగా ఎన్నికయిన నూతన కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల గ్రామ పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.